# పల్లకి

‘సీరపాణి’

“సోదరులారా! మధ్యాహ్నం వేళ దొడ్లోవున్న చెట్లక్రింద చేరి మనం చెడుగుడు ఆడుతూ వుండటంవల్ల, అది తనకు నిద్రాభంగంగా వుందని మా మావయ్య తలవాచేటట్లు చివాట్లు వేసి, ‘ద్వితీయ పంచవర్ష ప్రణాళిక అమలు జరుగుతున్న ఈ రోజుల్లో, ఇన్ని కమ్యూనిటీ ప్రాజెక్టులు ఇన్ని ప్రాంతాల ప్రజానీకాన్ని తెగ ఉద్ధరిస్తూ వున్న ఈ రోజుల్లో కనీసం, ఒక సాహిత్య సంఘాన్నా స్థాపించి, ఇతరులను కాకపోయినా, మన్ని మనం ఉద్ధరించుకోలేకపోవటం కటిక చేతగానితనమని ఆయన మన్ని హెచ్చరించిన కారణంగా ఈ సాహిత్య మహాసభను మనం స్థాపించుతున్న సంగతి సభ్యులందరికీ తెలుసు. కనీసం మనుచరిత్రన్నా పాఠం చెప్పుకోకుండా సాహిత్య గొడవల్లోకి దిగటం బాగుండదని ఆయనకు మనవిచేశాం. ఆయన మా అజ్ఞానానికి పకపకా నవ్వి: రసార్ణవమైన సాహిత్యరంగంలో ప్రవేశించి దాన్లో మునిగి తేలేవాడికి మెదడు చెడుతుందనీ, ఇక సంఘాలూ సమావేశాలూ ఈ గొడవుండదనీ జ్ఞానబోధ చేసిన కారణంగా చదువు సంధ్యల ప్రమేయం విసర్జించాం. (హియర్ హియ్యర్!—హర్షధ్వానాలు) మావయ్య సలహా సంప్రదింపులతో కొన్ని తీర్మానాలు తయారుచేశాం. వాటిని సభ్యులందరూ కిక్కురుమనకుండా ఆమోదిస్తారని ఆశిస్తున్నాం—

(1) వారం వారం ఒక సాహిత్య మహాసభ జరపాలి. (హాలు దొరక్కపోతే, మనం చెడుగుడు ఆడుకునే మావయ్యగారి దొడ్లో జామిచెట్టు క్రిందనే బహిరంగ సభగా యేర్పాటు చెయ్యవచ్చు) ఆ సభకు ఒక మంత్రిని అధ్యక్షుడుగానూ మరొకర్ని ప్రారంభకులుగానూ పిలవాలి. వారికి సాహిత్యంలో ప్రవేశముందా లేదా అనే ప్రమేయం అక్కర్లేదు. ప్రవేశం లేనివారికి ప్రవేశం కల్పించటంకంటే మహాకార్యమేముందిగనుక”—

‘మనం పిలిస్తే మంత్రులు వస్తారా?’

‘రాకేం జేస్తారు? ఇది మరేం డెమోక్రసీనా? మజాకానా?’—

‘సాహిత్యరంగంలోకి అధికార ప్రాబల్యం తీసుకురావటంవల్ల కలిగే ప్రయోజనమేమిటి?’

‘ద్వితీయ పంచవర్ష ప్రణాళిక అమలు జరుగుతున్నదన్న విషయం తెలిసికూడా ఏమిటీ అవివేకం?—సిట్డౌన్’—

‘ఇక రెండవ తీర్మానం—ఈ తీర్మానానికిముందు కొంత ఉపోద్ఘాతం చెప్పవలసి వుంది. ఇంతవరకూ మనం ఎవరం ఎట్టి మహాగ్రంథాలూ రచించలేదు. అయినా కొంతమంది ‘ట్రై’జేసి చూశాం. ఏదో తోచిన పిచ్చాపాటీ కొన్ని ఎక్సర్ సైజ్ పుస్తకాలు చెడగొట్టి, చేతిచమురు భాగోతంతో అచ్చుకూడా వేయించాం. వాటిని కొనే దిక్కులేదు సరిగదా ఉరికేయిస్తే చదివే దిక్కులేదు. కొంతమంది ‘రాస్కెల్స్’ వున్నారు. వాళ్ళేచెత్త వ్రాసినా జనం కొని చదువుతారు. అందుచేత వాళ్ళు ఈ సాహిత్య సంఘాలెందుకు పొమ్మంటారు’—

‘డౌన్విత్ ది రాస్కెల్స్!—డౌన్:—డౌన్!’—

‘సాహిత్య సంఘాలూ లేక, అచ్చేసే నాధుడూ లేకపోతే- మనం రచించే ఎక్సర్ సైజు పుస్తకాల గతేంకావాలి? సొంతంగా అచ్చేస్తే దేశంలో యే పంచాయితీ గ్రంథాలయం వీటిని మూజాస్తుంది? అందుచేత అధికార ప్రాబల్యం నశించాలనే రాస్కెల్స్ నశించాలనేది రెండవతీర్మానం.

మూడవతీర్మానం: మనం యింతవరకూ తస్కరంతులుగా వున్నాం. మన మెవడో దేశంలో ఎవడికీ తెలీదు. అందుచేత మనకి మనమే తెలివిడి చేసుకోవాలి. ఇందుకు మావయ్య ఒక చిన్న సలహా యిచ్చారు. మనం జరిపే వారసభల్లో వారానికి ఒకడికి చొప్పున మనలో ప్రతిఒక్కడికీ సన్మానం చెయ్యాలి. అంటే ఒకణ్ణి పల్లకీలోఎక్కించి మిగతా మనమంతా మొయ్యాలి’—

‘పోనీ బోయీలచేత మోయిస్తేనేం?..’


‘పల్లకీ అయితే తను ఊరికే ఇప్పించగలనుగాని—బోయీలకు డబ్బు యివ్వాలి పోస్తుందన్నాడు మావయ్య!—అయినా యిందులో దోషమేమీ లేదు-కృష్ణదేవరాయలంతవాడు పెద్దన పల్లకీ మోశాడు’_

‘సోదరులారా! కార్యదర్శి ప్రతిపాదించిన మూడు తీర్మానాలూ అమోఘంగా వున్నాయి. మొదటివారం సన్మానం, మీ అందరిలోకి గొప్పవాణ్ణయిన నాకు జరిగితే సబాసుగా వుంటుంది’—

‘శ్రాద్ధయోగ్యంగా వుంటుంది—అపర కాళిదాసును నేనిక్కడ వుండగా ఆ పప్పులేం వుడకవు—ఇదేం జామికాయల దొంగతనం అనుకున్నా వేమిటి గడ్డకారిలా వున్నావని ఘనత ఏడవటానికి’—

‘ఛీ! మీళ్ళిద్దరికీ బుద్ధిఅనేది ఏకోశానన్నా వుంటేనా? 1945 లోనే మనం రాసిపారేసిన మహాకావ్యం వెంకయ్యగారి అచ్చాఫీసులో, ఇప్పటికీ అలానే గుట్టలుబడి వుందని

(16 వ పేజీ చూడండి)



ప్రతి ఆదివారం రాత్రి 6.30 గం॥ లకు 41 మీటర్లమీద రేడియో సిలోన్‌లో దక్షిణ భారతభాష లన్నింటిలో వెలువడే ప్రోత్సాహక కళాకారుల ప్రోగ్రామ్,
అమృతాంజలి వినండి.

# ★ మన ప్రాచీన రచయితలు: ★

మీద ఓ పద్యం చెప్పరండీ' అని అడిగింది. వెంటనే చెప్పాడు సూరకవి.

'బాచా బూచులలో పల
బాచన్నే పెద్దబూచి భావింపంగన్
బూచంటె రాత్రి వెఱతురు
బాచన్నను చూచి పట్టపగలే వెఱతుర్'
అని చదివాడు.

(బాచన్న అనేది ముద్దుపేరు. ఈ బాచన్నే శుద్ధాంధ్ర రామాయణం వ్రాసిన బాలభాస్కరుడు.)

కొడుకు అంత చక్కనివాడట. రఘువంశాది కావ్యాలకు వ్యాఖ్యా నం వ్రాసి ఆసేతుశీతాచలం పేరు పొందిన ప్రతిభాశాలి మల్లినాథసూరిని ఒకనాడు భార్య 'అవునండీ! నామీద ఒక శ్లోకం చెప్పరూ-' అని అడగగా వెంటనే 'ఇదుగో చెబుతున్నాను విను.' అని

'తింత్రిణీదళ విశాలలోచనా
నింబపల్లవ సమానకుంతలా
మేరుమందర సమానమధ్యమా
మల్లినాథగృహిణీ విరాజతే'
అని చదివాడట.

చింతాకులవలె వెడల్పయిన కళ్ళు వేపచిగుళ్లకు పోటి వచ్చే కురులు, మేరుమందర పర్వతాలను పోలిన నడుము కలదై మల్లినాథుని యిల్లాలు విరాజిల్లుతూంది—ఆ యిల్లాలు ఇది విని ఎల్లా సహించిందో గాని యీరోజుల్లో అయితే? . . .

ప్రస్తావికంగా చెప్పినదే అయినా తిరుపతి వెంకటకవులలో ఒకరైన తిరుపతిశాస్త్రి గారు చెప్పిన యీ పద్యం ఎంతో గంభీరమైన అర్థాన్ని చెబుతూ పక్కున నవ్విస్తుంది.

"మును సౌగంధిక పుష్పమున్ గొనగ
భీముండేడ్దెరం బోవు త్రో
వను సాక్షాత్కృతిచేసి ఖడ్గమృగమున్
వారింపగా సంజనా
తనయుం డెక్కుడు పేర్మి నిచ్చిన పదార్థంబే
సుమా యీపయిన్
జనువాడార్జనసేయు వెంకటకవి!
సారస్య మట్లుండుటన్—

ఈ పయిని లోకంలో సారస్యమునుబట్టి అర్జనకుపోతే వచ్చేది వెంట్రుకలే అనే భావాన్ని శాస్త్రులుగారు ఇంత గంభీర ధ్వనితో చెప్పారు.

చాలా శ్రమపడి హాస్యరసం పోషించి వ్రాయాలనే సదుద్దేశం గల ప్రతిభావంతులున్నా ఆలాటి గ్రంథాలు చాలా - చాలా యేమిటి - వేళ్ళమీద చెప్పాలన్నా అట్టే లేవు.

కూచిమంచి జగ్గకవి చంద్రరేఖావిలాపం తిట్టుకవిత్వంగా పొందిన పేరు బాగానే ఉంది. అందులో హాస్యం లేకపోలేదు. కాని దానిని ప్రమాణగ్రంథంగా పండితులు అంగీకరించినట్లు కన్పట్టదు. ఏమైనా హాస్యం ప్రధాన రసంగా ఉద్భవిల్లవలసే కథావస్తువును తీసుకొని కావ్యాలు ప్రత్యేకంగా వ్రాయవలసే అవసరం ఎంతైనా ఉంది. కాని అది మాటలతో అయేపనిమాత్రం కాదు. ★


## ఎంతో అందముగ కనపడండి
## —బిన్నీవారి అసలైన సిల్కు జార్జెట్
## చీరను కట్టుకోండి



మీరు బిన్నీవారి అసలైన సిల్కు జార్జెట్ చీరను కట్టుకొని చూడండి మీరు ఎంతో అందముగ కనపడతారు దాని అపురూపమయిన రంగులు వాడిపోవు లేక తగ్గిపోవు అది అసలైన సిల్కుతో వేయబడినది కనుక దాని మెత్తదనము మరియు సహజమైన తళతళ చాల కాలము ఉండును.

బిన్నీవారి జార్జెట్ సిల్కు చీరను మీ యిష్టమువచ్చినన్ని సార్లు ఉతుకుకొన్నా, తీక్షణమైన ఎండలో ధరించినా దాని రంగులు ప్రకాశవంతముగా ఉంటాయి మరియు దాని కుచ్చెళ్లు సొగసుగా పాదాల మీద పడుతూ ఉంటాయి.

అందముగ చాల కాలము మన్నే బిన్నీవారి సిల్కు జార్జెట్ చీరలను ఎల్లప్పుడూ కొనండి!

---

బిన్నీవారి యితర సిల్కు చీరలు

మెత్తని సిల్కు చీరలు పుష్కలముగా

దశమువంటి ఈ మెత్తని సిల్కు చీరలు బంగారు అంచు మరియు సరిక్రొత్త డిజైనులతో తళతళలాడే రంగులలో దొరకుతున్నాయి. వీనిని యింటివద్ద ఉతుకుకోవచ్చును.

క్రేప్ సిల్కు చీరలు ఈ క్రొత్త, దర్జాగా ఉండే అసలైన సిల్కు చీరలు అందముగ ఒంటిమీద నిలుస్తాయి దివ్యమైన బంగారు అంచుగల డిజైనులలో దొరకుతున్నాయి.

బిన్నీవారి అసలైన చీర లన్నిటిమీద బంగారు రంగులో యీ ముద్ర వేయబడియున్నది

బెంగుళూరు వులెన్, కాటన్ అండ్ సిల్కు మిల్స్ కంపెనీ లిమిటెడ్
మ్యానేజింగ్ ఏజెంట్లు
బిన్నీ అండ్ కంపెనీ (మద్రాసు) లిమిటెడ్


# పల్లకీ

(3 వ పేజీ తరువాయి)

పిల్లకి తెలిస్తేనా యేడిస్తేనా?'

'ఒరే అబ్బాయిలూ! ఈ శపథిప లన్నీ నాతో లాభం లేదు. బస్తీమే సవాల్! కురుపు కట్టిన ఆంజనేయులు బిళ్ల నా మెళ్లో వుండగా నన్ను జయించంది నాముందు మరో పిల్లిగాణ్ని పల్లకీ యెక్కనిస్తానా?—హో! యూర్ ఫులి!'—(మీసం దువ్వి తొడగొడతాడు)

'అరే! ఏమిటిదంతా? సాహిత్యానికి పస్తీకి సంబంధం ఏమిటి?'—

'ఒరేయ్! అతిగా పేలకు. నాకసలు చిరాగ్గా వుంది—సాహిత్యంట సాహిత్యం! పల్లకీ యెవడెక్కినా సరే పీక నులిపేస్తాను. మందలించే పెద్దా చిన్నా లేకపోయినప్పుడేం చేస్తాం - నాబోటి రౌడీవెధవే జోక్యం చేసుకోవలసి వస్తుంది!' ★